భం గురువాణి

ఫిబ్రవరి 27, 2025 సంచిక - 241

# మీలో ఉన్న పరమాత్ముడు మీకు ఎందుకు కనపడటం లేదు ?

సామాన్యంగా వేదాంతులు, పుణ్యపురుషులు, అనుభవజ్ఞులు ఏమంటుంటారంటే ఆ పరాత్ముడు మనిషికి చాలా దగ్గరలోనే ఉన్నాడు. **మనిషి యొక్క హృదయంలోనే ఆ పరమాత్ముడు దాగి ఉన్నాడు** అని అంటుంటారు. మరి మనిషికి లోపల ఉన్న పరమాత్ముడు మనిషికి ఎందుకు కనబడటం లేదు? ఎంతమంది పరమాత్మున్ని ఆ పరాత్పరున్ని చూశారు? ఒక ప్రశ్న ఇది.

మనిషికి అతి సమీపంలో తన హృదయంలోనే ఉన్న పరమాత్ముడు మరి ఎందుకు కనిపించడం లేదు? ఆ లోపం ఏంటంటే మీ లోపల దాగియున్న శత్రువులు ఆ పరమాత్ముడు, పరాత్పరుడు అనే రత్నాన్ని

దొంగలించే దానికి ప్రయత్నం చేస్తున్నారు. కనుకనే మీలో దాగి ఉన్న పరమాత్ముడు మీకు సాక్షాత్కారం ఇవ్వడం లేదు. ఆ శత్రువునే మీలో దాగి ఉన్న "అరిషడ్వర్గాలు". కామము, క్రోధము, మోహము, లోభము మదము, మాత్సర్యం అన్నటువంటి అరిషడ్వర్గాలు మీలో ఉన్న జ్ఞానమనే రత్నాన్ని, ఆ పరమాత్ముడు అనే రత్నాన్ని దొంగలాగా దోచుకొనే దానికి ప్రయత్నం చేస్తూ ఉంటాయి.

*కనుక శిష్యభక్తాదులారా ! మీలో దాగి ఉన్న అరిషడ్వర్గాలు అనే శత్రువులను పారద్రోలి జ్ఞానమనే ఆ పరమాత్మున్ని దర్శించడానికి శాయశక్తులా ప్రయత్నం చేయగలరని ఆశిస్తూ ఆశీర్వదిస్తున్నాను.*







శ్రీశ్రీ సద్గురు బాబా అన్వరానంద వారి వేదాంతోపన్యాసము నుండి గ్రహింపబడినది.